
# ప్రశ్న చెపుతామమ్మా..ప్రశ్న..!

నైపు ఆదిశేషారెడ్డి



ఎఱ్ఱటి మట్టిని లేపుతూ 'రయ్'మంటూ దూసుకొచ్చిన రోడ్ రవాణా సంస్థ బస్సు 'మిట్టమీద కండ్రిక రచ్చబండవద్ద కీచుమంటూ అరుస్తూ ఆగింది.

గుప్‌మంటూ ఎఱ్ఱదుమ్ము బస్సును కమ్మేసింది.

దుమ్ము వూదుకొంటూ ప్యాసింజెర్లు దిగారు.

బస్సు వెళ్లిపోయాక, రేగిన దుమ్ము తగ్గింది. దిగినవారు తలో దిక్కుకు వెళ్లిపోయారు. వారిలో ఒకతను నింపాదిగా రచ్చబండవైపు నడిచాడు. తన దృష్టిని అక్కడ కూర్చున్న వారివంక మరల్చాడు.

ఇద్దరు పెద్దాళ్లు పులీ, మేకా ఆడుకొంటున్నారు.

ఓ పెద్దాయన చుట్ట పీలుస్తూ... ఎక్కడో ఆలోచిస్తున్నాడు.

యింకో ముసలాయన తలక్రింద పైపంచ చుట్టబెట్టుకొని కునుకు తీస్తున్నాడు.

అతను వారిని చూశాడే తప్ప... వారెవరూ పట్టించుకోలేదు. వారి లోకం వారిదే...

అతను వాచీ వంక చూసుకొన్నాడు. పదకొండు దాటింది. చంకకు తగిలించుకొన్న చేతిసంచిని తెరిచి, అందులోంచి విబూధి తీసి ముఖాన రాసుకొన్నాడు. కండువాను తీసి తలపాగాలా బిగించాడు. తిరిగి సంచిని చంకకు తగిలించి... రచ్చబండకు దిగువగా వున్న మట్టిబాటన నడకసాగించాడు.

ఫర్లాంగుదూరంలో పల్లె కన్పిస్తుంది. అక్కడక్కడా విసిరేసినట్లున్న యిళ్లు. డాబాలు... యెక్కువ సంఖ్యలో పూరిళ్లు... అభివృద్ధి చెందిన దాఖలాలు తక్కువ...

తనకి కావల్సిందీ... అదే...! నాగరికత మరీ తెలియనిపల్లె. నాజూకుతనం యెరగని నారీమణులు.

తను ముందుకు నడుస్తూ... చుట్టుప్రక్కల యిళ్లూ, లోగిళ్లూ గమనిస్తూ.... ''ప్రశ్న చెపుతానమ్మ... ప్రశ్న....!!'' అనసాగాడు.

పల్లె మధ్యవరకూ వెళ్లాడు. వేపచెట్టు క్రింద ఐదారుమంది ఆడాళ్లు కూర్చొని కబుర్లాడుకొంటున్నారు. సాధారణంగా ఆ సమయంలో పల్లెలోని మగజనమంతా పనులకు వెళతారు. పని చేయనివారు... చంటాళ్లు, ముసలోళ్లు మాత్రమే వుంటారు.

''ప్రశ్న చెపుతానమ్మ.... ప్రశ్న....!!'' అన్నాడు. వారంతా తలెత్తి తన వంక ఓ మారుచూసి, మళ్లీ కబుర్లకి దిగారు.

వారిలో యెలాంటి స్పందన రాలేదు. యింకా ముందుకు సాగి, వీధి చివరివరకు వెళ్లి వెనక్కి తిరిగాడు. వేపచెట్టు దగ్గరకు వచ్చి మరోసారి అన్నాడు.

స్పందన రాలేదు.వారి లోకంలో వారున్నారు.

రెండడుగులు ముందుకువేసి ఓ ఇంటి ముందు ఆగాడు.

సుమారైన లోగిలి.... కాస్త వున్నంత వారిగానే కన్పిస్తూంది.

వాకిట్లో నిల్చొని యింటివైపు తేరిపార చూశాడు.

అప్పుడు... తను అనుకున్నట్టే జరిగింది...! వేపచెట్టు క్రింద కబుర్లాడుకొంటున్న వాళ్లలో చలనం వచ్చింది. వారిలోంచి ఒకామె చకచక తనవైపు వస్తూ ''యేందయ్యా...! పెద్దాయనా... మా యింటిలోకి చూస్తున్నావ్?'' అంది.

అతను ఉలకలేదు... పలకలేదు. మౌనంగా కళ్లు మూసుకొని తనలో తనే యేదో గొణుక్కుంటున్నాడు.

ఆమెలో టెన్షన్ పెరిగిపోతోంది. అతని వంక, తన యింటి వంక మార్చి మార్చి చూస్తోంది. యింతలో మిగతావాళ్లు అక్కడకు చేరారు.

అతను రెండు నిమిషాల తర్వాత మెల్లిగా కళ్లు తెరిచాడు.

వారందరూ ఆతృతగా ''యేంటి పెద్దాయనా...?'' అన్నారు.

''ఏంమ్మా...! యీ యిల్లెవరిది...?'' అతను అడిగాడు.

''మాదేనయ్యా...! యేటయింది....?''

''యీ యింట్లో యేదో దోషం కనబడుతుంది.... కొంచెం పరిశీలిస్తేగాని పూర్తిగా అర్థం కాదు...'' అంటూ లోపలికి నడిచాడు.

''అమ్మో...! దోషమే... యేంటి పెద్దాయనా...''

''దోషం లేదు... గీషంలేదు... నువ్వేం గిలి సెప్పొద్దు...''

''పెద్దాయనా... యింట్లోకెళ్లద్దు... వచ్చెయ్...''



## అమ్మానాన్నలపై అమీషా దావా!!!

అనుకున్నంతా అయింది. అమీషా పటేల్ తన తండ్రిమీద దావా వేసింది. తన డబ్బంతా తల్లీతండ్రీ తినేశారనీ, వేటికీ లెక్కాపత్రం లేదనీ... చాలారోజులుగా అమీషా దర్శకుడు విక్రమ్‌భట్‌కు చేరువగా వుంటోంది. ఇంటికి కూడా రాత్రిళ్లు సరిగా వెళ్లడంలేదు. కూతురు డబ్బు తినేసేంత దుర్మార్గులం కాదంటారు ఆ తల్లిదండ్రులు. డబ్బంతా పిల్ల చేతుల్లో పెడితే అతగాడు మొత్తం హారతి కర్పూరం చేస్తాడని తమ భయం అంటారు. ఇవాళంటే విక్రమ్ తన జీవితంలోకి వచ్చాడని, కానీ అంతకుముందు మాటేమిటని అమీషా వాదిస్తోంది. అసలు మొదటి సినిమా నుంచీ కూడా తన డబ్బు ఏనాడూ తన పేరిట జమకాలేదని, అంతా తల్లిదండ్రులు తమ పేరిట బ్యాంకుల్లో వేసేసుకున్నారనీ ఆ పిల్ల వాదన. మొత్తానికి అంతా కలిసి వీధినపడ్డారు. చిరంజీవి విక్రమ్ వింత చూస్తూ వినోదిస్తున్నాడు.

అతని వెనకాలే తలోమాట అన్నారు. అయినా అతను అవన్నీ విన్పించుకోనట్లు... ఇంటికి నాలుగువైపులా కలియతిరిగి, బయటికి వచ్చి... కళ్లు మూసుకొని దీక్షగా ధ్యానంలోకి వెళ్లాడు.

కొద్దిసేపటి తర్వాత కళ్లు తెరచి వారివైపు చూశాడు.

వారి ముఖాల్లోని ఆందోళన గమనించాడు. రెండుసార్లు బలంగా వూపిరిపీల్చి వదిలాడు.

''మీలో యెవరిదమ్మా... యీ యిల్లు...''

''మాదేనయ్యా...'' ఒకావిడ ముందుకు వస్తూ అంది.

''ఈ యింట్లో కొన్ని దుష్టశక్తులు చేరివున్నాయి. త్వరలో యీ యింటి మగాయనకు ప్రమాదం జరగబోతోంది...'' అన్నాడు.

''ఆఁ... యివన్నీ మామూలే! ఆయన మాట నమ్మొద్దు. డబ్బుల కోసం యిట్లా చెప్పి భయపెడతారు...'' వెనకాల ఉన్న ఆడోళ్లు అన్నారు.

''అమ్మా...! పక్కోళ్ల మాటలు వినవద్దు. యెందుకంటే ప్రమాదం జరిగేది యింట్లో వాళ్లకే...! వారికేం యేదయినా అంటారు... తర్వాత నష్టం నీకే...''

''అయితే దీనికి రుజువేంటి...?'' మరో ఆవిడ ప్రశ్నించింది.

''అదీ ప్రశ్న...! అలా అడగండి బాగుంది... కావాలంటే రుజువు చేసి చూపిస్తా... '' ధీమాగా చెప్పాడతను.

''అలాగే నిరూపించు... '' అంటూ నిలదీశారు.

అతను నిరూపించటానికి సిద్ధమన్నట్లు... అంగీకరించాడు.

చాప తెప్పించాడు.

వరండాలో పరచి, దానిపై పద్మాసనం వేసి మౌనంగా మంత్రోచ్చారణ సాగించాడు.

మధ్యలో కళ్లు తెరిచి వాళ్లకు చిన్న చిన్న పనులు పురమాయించాడు.

ఒక పళ్లెం తెప్పించాడు. యెవరూ ముట్టని నీరు చెంబుతో తెప్పించాడు. (అంటే నేరుగా బావిలోంచి తోడిన నీరు).

అక్షింతలు తెప్పించాడు.

యివన్నీ చేస్తున్నవారిలో కూడా ఆసక్తి, ఆందోళన...

పూజా కార్యక్రమం మొదలైంది...

మంత్రోచ్చారణలో వేగం పెరిగింది... స్వరం పెరిగింది.

సంచిలోంచి విబూధి తీశాడు.

''ఓం... హ్రీం... క్లీం...'' అంటూ విభూదిని మంత్రించి దానిని ఇంటి నలువైపులా చల్లించాడు. చెంబులోంచి నీటిని మంత్రించి పళ్లెంలో పోశాడు.


మళ్లీ కొద్దిసేపు మౌనం... తిరిగి మంత్రోచ్చారణ...

అక్షింతలు చేతిలోకి తీసుకొన్నాడు.

''ఓం...హ్రీం... క్లీం.. రక్తపిశాచీ... వచ్చెయ్... దుష్టశక్తీ... వచ్చెయ్... చూపించు నీరూపం.. చిందించు రక్తం... ఓం...హ్రీం... క్లీం...రా...! రా...!''

తీవ్రస్థాయిలో అంటూ అక్షింతలు పళ్లెంలోకి విసర సాగాడు.

## నోటిపూత తగ్గాలంటే...



నోట్లో పొక్కులు, పూత శరీరంలో వుండే వేడి మూలంగా వస్తుందని పెద్దలు చెబుతుంటారు. అయితే టెన్షన్, సక్రమంగా పాటించని ఆహారపు అలవాట్లే నోటిపూతకు కారణమని వైద్యులు చెబుతున్నారు. నోటిపూత తగ్గిపోవాలంటే.... నిమ్మకాయను రెండుగా కోసి ఒక డిప్పలో గింజలను తీసి దానిపై జీలకర్రపొడి వేసి నిప్పులపై ఉడికించాలి. ఆ డిప్పను తీసి చల్లార్చి చప్పరించి రసం మింగుతూ వుంటే నోటిపూత నయమవుతుంది. మామిడాకుల కషాయమును కాచి నోటితో పుక్కిలించాలి. గోరింత ఆకుతో కషాయమును కాచి నోటితో పుక్కిలిస్తే నోటిపూత తగ్గుతుంది. అడవి ఆముదపు చెట్టు పాలను పిండి నోటిలో వేసుకొని పుక్కిలించి నోరును శుభ్రంగా కడుక్కోవాలి. ఈ విధంగా రెండుమూడు రోజులు చేస్తే నోటిపూత తగ్గుతుంది. తుమ్మ చెక్క, దానిమ్మ చెక్క గంజిలో కాచి పుక్కిలించినా నోటిపూత నయమవుతుంది. పొంగించిన వెలిగారం తేనెతో కలిపి నాలుకకు పట్టించినా నోటిపూత తగ్గుతుంది.

వాళ్లంతా యేకాగ్రతగా తన వంక చూడటం గమనిస్తు న్నాడు.

మంత్రాలు చెపుతూనే, వారిని నీటి పళ్లెం వంక చూడమని సైగచేశాడు.

క్రమ క్రమంగా నీరు ఎర్రగా మారసాగింది.

ఆమె ముఖంలో ఆందోళన ప్రారంభమైంది. మరికొద్ది సేపట్లో పళ్లెంలోని నీరంతా రక్తంలా ఎర్రగా మారిపోయింది.

''చూశారా..! రక్త పిశాచిని యీ పళ్లెంలోకి తెచ్చాను. రక్తంలా మారిన నీటిని చూడండి. యింతకంటే రుజువేం కావాలి...'' వారికి పళ్లెం చూపిస్తూ అన్నాడు.

వారి కళ్లల్లో భయం... శరీరం వణుకు మొదలైంది....

''పెద్దా యనా...! నిజంగా పిశాచం వుందా...?'' యింటావిడ భయంగా అంది.

''ఇంత బాగా కంటికి కన్పిస్తావుంటే... యింకా అనుమాన మేనా... అంటూ చేతిసంచిని చంకకు తగిలించుకొంటూ పైకి లేచాడు.

''అయితే ... యెట్టా పెద్దాయనా...! దాన్ని ఎలా వదిలించు కోవాలి...''


''దాన్ని తరిమేయటమే మార్గం...''

''తమరు సేస్తారా...''

ఆశగా చూసింది.

''యెంత పిచ్చిదానివమ్మా...! అంతటి రక్త పిశాచిని ఈ పళ్లెంలోకి రప్పించి, నిజం కక్కించిన వాడ్ని. బయటకు తరిమేయటం నాకు ఒక లెక్కా...''

''అయితే.... ఆ పనేదో చేసేయండి పెద్దాయనా...'' ప్రాధేయ పూర్వకంగా అడిగింది.



''సరే... దానికి కొంత ఖర్చవుతుంది... శాంతి చేయాలి...''

''యెంతవుద్ది....''

''వెయ్యి రూపాయలు అవుతుంది....''

''అమ్మో! అంతయితే నావల్లకాదు. మా ఆయనరాగానే ఆయనతో చెప్పి చేయిస్తాను... అప్పటిదాకా వుండు పెద్దాయనా...''

''మీ ఆయన వచ్చేదాక ఆగటం కుదరదు. నేను పదిచోట్ల తిరిగేవాడిని. ఈ రోజు యిక్కడకు ఆ దేవత పంపగా వచ్చాను... ఒక చోటే ఉండటం వీలుపడదు...'' తాపీగా చెప్పాడతను.

''సర్లే పెద్దాయనా...! యింట్లో మొగాయినలేడు కదా... అయిదొందలు యిస్తది. పిశాచాన్ని తరిమేసిపో...'' అంటూ మిగతా ఆడోళ్లు బేరం మొదలుపెట్టారు.

మొదట్లో ససేమిరా అన్నా... కాసేపటికి ఆరొందలకు ఒప్పందం కుదిరింది.

పని ప్రారంభించాడు.

ఇంటికి నాలుగు మూలలా నీళ్లు చల్లి ముగ్గు వేయించాడు.

వరండాల్లో నీల్లు చల్లి ముగ్గు వేయించాడు.

నూనె దీపం వెలిగించి ముగ్గు మధ్యలో ఉంచాడు.

సంచిలోంచి నిమ్మకాయలు తీసి, నాలుగు మూలల్లో కోసి... వరండాలోకి వచ్చాడు.

పద్మాసనం వేసుకొని... దీక్షగా మంత్రోచ్చారణ మొదలుపెట్టాడు. మధ్యమధ్యలో కళ్లు తెరిచి, ఇంటి నాలుగు దిక్కుల నుండి పిశాచాన్ని పిలుస్తున్నట్లు చేతితో సైగలు చేశాడు.

చేతి సంచిలోంచి పొడవాటి ఇనుపకడ్డీని బయటకు తీశాడు. నూనె దీపానికి ఒక చివర ఉంచాడు. కడ్డీని వేడి చేయటం మొదలుపెట్టాడు.

మంత్రోచ్చారణ స్థాయి పెరిగింది.

వారు అతనివంక భయంగా, భక్తిగా... ఆరాధనగా చూస్తున్నారు...

సమయం సాగుతూవుంది...

ఇనుప కడ్డీ మీద అతికించిన ఒక చిన్న మేకు రాలి క్రిందపడింది.

దానిని తీసి ఒక సీసాలో వేశాడు.

మళ్లీ మంత్రోచ్చారణ... మరోమేకు వూడి పడింది...

అలా అలా... నాలుగు మేకులు రాలాయి.

నాలుగు మేకుల్ని ఖాళీసీసాలో వేసి, మూత గట్టిగా బిగించి చేతి సంచిలో వేసుకొన్నాడు.

''అయిపోయింది. మీ యింటి పిశాచాల్ని బంధించి సీసాలో పెట్టాను. యింక మీరేం భయపడనవసరంలేదు...'' అన్నాడు పూజలోంచి బయటకువచ్చి.

''పోయిందని మాకు నమ్మకం యెట్టా...!'' అడిగారు వారు.

నవ్వాడతను.

''నాకు తెలుసు మీకిలాంటి అనుమానం వస్తుందని... మళ్లీ రుజువుకావాలి... అంతేగా...'' అన్నాడు.

అవునన్నట్లు తలూపారు.



పద్మాసనం వేసి కూర్చున్నాడు.

మళ్లీ పళ్లెం, బావినీరు, అక్షింతలు తెప్పించాడు.

మంత్రోచ్చారణ కావించి... అక్షింతలు పళ్లెంలో విసిరాడు.. పళ్లెంలో నీరు రక్తం రంగులోకి మారలేదు. పసుపు రంగులోకి మారింది.

వారి ముఖంలో సంతోషం... అనుమానం తీరింది.

''మీ అనుమానం తీరినట్లే...' నవ్వుతూ అన్నాడు.

వారు తృప్తిగా తలాడించారు.

దక్షిణగా ఆరువందలతో తాంబూలం యిచ్చిందామె.

అతని కాళ్లకు మొక్కింది.

''నిశ్చింతంగా ఉండండి...'' అంటూ ఆశీర్వదించాడు.

చేతిసంచి సర్దుకొని బయలుదేరాడతను.

''పెద్దాయనా...! ఒకసారి మా యింట్లో కూడా చూసి చెప్పండి...'' అంది మరొకావిడ... అతని వెనకాలే నడుస్తూ.

''లేదమ్మా...! దేవత ఆన. ఆమె ఆన లేకుండా యేమీ చెప్పవైను. ఈ రోజు ఆ తల్లి దీవెన పూర్తి అయింది. యిక ఆ తల్లి పలకదు. తల్లి చెపితే... మరోసారి వచ్చి ప్రశ్న చెపుతాను...'' అంటూ.. వారి నుండి సెలవు తీసుకొని రచ్చబండవైపు దారి తీస్తుండగా ఒక కుర్రాడు వచ్చి ''ఆగవయ్యా మహాను భావా'' అని నిలదీసాడు.

పెద్దాయన గతుక్కుమన్నాడు.

నీ మంత్ర రహస్యం చెబుతా విను'' అన్నాడు కుర్రాడు.

జనం ఆశ్యర్యంగా చూసారు.

''నీటిలో విభూదిరూపంలో సున్నం, అక్షింతల రూపంలో పసుపు కలిసాయి. అందుకే ఎర్రగా మారాయి. రెండోసారి విభూది కలపలేదు అందుకే ఎర్రగా మారలేదు. ఇనుప కడ్డీకి లక్కతో మేకులు అతికించావు. కడ్డీ వేడెక్కితే మేకులు వూడి పోయాయి'' అని మర్మాని విప్పాడు.

ప్రజల కోపానికి మంత్రగాడు పారిపోయాడు.

★

# ఇకపై నిత్య యవ్వనం

అమృతం తాగినవారు నిత్యయవ్వనంతో వుండవచ్చనీ, వారికి జబ్బులేమీ రావనీ, మరణమనేది వుండదనే పురాణగాథ మనందరకూ తెలిసిందే. ఆధునిక వైద్యశాస్త్ర పరిజ్ఞానం అభివృద్ధి చెందాక శాస్త్రజ్ఞులు అమృతం లాంటి ఔషధాలను కనిపెట్టారు. ఇంకా కనిపెడుతూనే వున్నారు. వాటిలో అమెరికాకు చెందిన ఏమ్స్ తనభార్య సహకారంతో కనిపెట్టిన మందులు బహుళ ప్రాచుర్యం పొందాయి. 1990 దశకంలో ఏమ్స్ తన భార్య పుట్టినిల్లయిన ఇటలీ వెళ్లినప్పుడు అక్కడ మరో శాస్త్రవేత్తతో కలసి ఇరువురూ కొన్నిరకాల పరిశోధనలు చేశారు. వాటిలో అల్కర్ ఒకటి. ఇది అత్యంత సహజమ్మైన జీవపదార్థంతో రూపొందించిన ఒక దివ్యమైన జీవరసాయనం. ఇది శరీరం శక్తివిహీనం కాకుండా చేసి నూతనోత్తేజాన్నిస్తుంది. దీనిని ఆయన రెండుసంవత్సరాల వయసు గల కుందేళ్లపై ప్రయోగించి చూడగా అద్భుతమైన ఫలితాలనిచ్చింది. అవి రెండు నెలల వయసుగల కుందేళ్లలా మరింత చురుకుగా చెంగుచెంగున గంతులు వేశాయి. దాంతో ఆయన అల్కర్ అల్ఫా లిపోయిక్ యాసిడ్, ఎసిటిల్ - ఎల్- కార్నిటైన్ మిశ్రమానికి మరికొన్ని మూలికలు కలిపి రూపొందించిన ఔషధాలు అమృతంలా పనిచేస్తాయని పేరుపొందాయి. ఈ మందులు వాడడం వల్ల మానవ శరీరంలోని కణాలు మృతిచెందకుండా చేసి వాటికి ముసలితనం రానీకుండా చెయ్యడం ద్వారా యవ్వనపు పొంగు చల్లారకుండా చెయ్యొచ్చని వారు నిరూపించారు. ఇవి ఆయుః ప్రమాణాన్ని పూర్తి స్థాయిలో పెంచలేకపోయినా, మరణాన్ని తాత్కాలికంగా వాయిదా వేసేందుకు పనికి వస్తాయి. అంతేకాదు బతికిన న్నాళ్లూ రోగాలూ, రొష్టులతో బాధపడి, ముసలి డొక్కులా మారకుండా ఉత్సాహంగా, ఉల్లాసంగా, నవ్వుతూ, తుళ్లుతూ జీవించేలా చేసేందుకు ఇటువంటి మందులు పనిచేస్తాయని చెప్పవచ్చు.

ఇంతకూ అసలు ముసలితనం ఎందుకు వస్తుంది? అని ప్రశ్నించుకుంటే, సింపుల్‌గా కణవిభజన వల్ల అని చెప్పవచ్చు. విడిపోయిన కణాలు క్రమంగా బలహీనపడి మృతి చెందడం వల్ల, ఒంట్లో ఓపిక నశించడం, కంటిచూపు మందగించడం, చురుకుదనం తగ్గిపోవడం, శరీరం ముడతలు పడి పటుత్వం కోల్పోవడం వంటి లక్షణాలు కనబడి, వృద్ధాప్య ఛాయలు గోచరిస్తాయి. అయితే, కణవిభజన జరగకుండా చేయడం, మృతకణాలకు తిరిగి జీవశక్తి ఇచ్చేదిశగా పరిశోధనలు జరుగుతున్నాయి. అదే జరిగితే ఇక అందరూ నిత్యనూత్న యవ్వనంతో అందమె ఆనందం, ఆనందమె జీవిత మకరందం అని ఎంచక్కా డ్యూయెట్లు పాడుకోవచ్చు.

**- భాస్కర్**